# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.04.09.2025.**

## నిముషాల వ్యవధిలో మహిళ ప్రాణాలను కాపాడిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలిసులు

ఈ రోజు కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామానికి చెందిన వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో భర్త తో గొడవపడి చనిపోతాను అని చెప్పి విజయవాడ వచ్చేసినట్లు కంకిపాడు పోలీస్ వారు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కంట్రోల్ రూం కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే కంట్రోల్ రూం వారు కృష్ణ లంక మరియు వన్ టౌన్ పోలీస్ వారికి సమాచారం అందించడం జరిగింది.

సమాచారం అందుకున్న వన్ టౌన్ మరియు కృష్ణ లంక పోలీస్ వారు అప్రమత్తమై సిబ్బంది తో బస్ స్టాండ్, పద్మావతి ఘాట్, సీతమ్మవారిపాదాలు, మార్కెట్, రధం సెంటర్, ప్రకాశం బ్యారేజ్ మొదలైన ప్రాంతాలలో విసృతం గా గాలించడం జరిగింది.

ఈ క్రమంలో ప్రకాశం బ్యారేజ్ వద్ద సదరు మహిళను గుర్తించిన పోలీస్ వారు అదుపులోనికి తీసుకుని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడం జరిగింది.

సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అతి తక్కువ వ్యవధిలో ఒక మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

* * *